## జాతీయ రహదారులపై భద్రతా చర్యలు చేపట్టాలి

**: మైనర్లకు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు - జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**



**కర్నూలు, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** జాతీయ రహదారులపై ప్రమాదాలు జరగకుండా పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టాలను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్హెచ్ 44 రహదారిలో ఆదర్శ మారుతి షోరూం, గోశాల దగ్గర రంబుల్ స్ట్రిప్స్, ఐరన్ బ్యారికేడ్స్‌ను త్వరితగతిన ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు .. సొంతంగా ఏర్పాటు చేయకూడని ట్రాఫిక్ పోలీస్‌తో సమన్వయం చేసుకుని, వారు సూచించిన ప్రదేశాల్లో ఐరన్ బ్యారికేడ్స్ ఏర్పాటు చేయాలని ఎన్హెచ్ 44 అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కేంద్రీయ విద్యాలయం దగ్గర ఉన్న స్పీడ్ బ్రేకర్లను సరిచేసి వాహనదారులు వాటి గుర్తించేలా రంగు వేయించాలని ఆర్ అండ్ బీ ఎస్ఈ ని ఆదేశించారు. ఎన్హెచ్ 40 లో హైమాస్ లైట్స్ పది రోజులలోపు పూర్తి చేయాలని సూచించారు. అర్బన్ ట్రాన్స్పోర్ట్ ప్లాన్ లో భాగంగా రానున్న పది సంవత్సరాల వరకు ఫ్రీగా రవాణా జరిగేలా ప్రతిపాదనలు రూపొందించి సోమవారం నాటికి అందజేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ, పోలీసు అధికారులను ఆదేశించారు. బళ్లారి చౌరస్తా, రాజ్ విహార్ సర్కిల్ లో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉండేందుకు సంబంధిత అధికారులు సమీక్షించి, పరిష్కారం మార్గాలపై దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. మైనర్లకు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశం లో రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీధర్, ఆర్టిఓ రమేష్, ట్రాఫిక్ డిఎస్పి నాగభూషణం, ఆర్టీసి అధికారులు, మున్సిపల్ సిబ్బంది, నేషనల్ హైవే కర్నూలు, అనంతపురం జిల్లాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రబీ ఆశలు.. అడియాశలేనా..!

- ఆకాశం వైపు ఆశగా ఎదురు చూస్తున్న అన్నదాత
- ఉమ్మడి జిల్లాలో రబీ సాధారణ సాగు విస్తీర్ణం 3,20,525 హెక్టార్లు
- ఇందులో 4లక్షల ఎకరాల్లో పప్పుశనగ సాగు
- లక్ష క్వింటాళ్ల వరకు సబ్సీడీ శనగలు పంపిణీ చేసిన ప్రభుత్వం
- ఇప్పటికే 40శాతం మేర విత్తనం వేసిన అన్నదాతలు
- వర్షం పడితే పూర్తి స్థాయిలో సాగుకు అవకాశం ..
- వరుణుడు కరుణించకపోతే రూ.కోట్లు పెట్టుబడులు నేలపాలే ..!



ఉమ్మడి కర్నూల్ జిల్లాలో రైతన్నల రబీ ఆశలు అడియాశలు అయ్యో పరిస్థితులు నెలకొన్నాయి. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ఉమ్మడి జిల్లాలో విస్తారంగా సాగుచేసే పప్పు శనగ రైతులు ఇప్పుడు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూసే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే ఖరీఫ్ సాగు ఉమ్మడి జిల్లా రైతన్నలకు తీవ్ర కష్టాలనే మిగిల్చింది. జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఖరీఫ్ సాగుకు ఏమాత్రం సహకరించక పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ పరిస్థితుల్లో రబీ సీజన్ సాగైనా తమను గట్టెక్కించక పోతుందా అన్న ఆశతో అన్నదాతలు రబీ సాగుకు సిద్ధమయ్యారు. కాగా ఉమ్మడి కర్నూల్ జిల్లాలో మాత్రం ఇప్పటి వరకు భారీ వర్షాల జాడ కానరావడం లేదు. అరకొర చినుకులు తప్ప ఒక్కసారి కూడా భారీ వర్షం నమోదు కాలేదు. ఈ పరిస్థితుల్లో అన్నదాత మొక్కవోని ధైర్యంతో రబీ సాగును వడి వడిగా ప్రారంభించాడు. జిల్లాలో రబీ సాధారణసాగు విస్తీర్ణం సుమారు 3,20,525 హెక్టార్లుగా వున్నట్లు వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. ప్రధానంగా పప్పుశనగ పంటను అధికంగా 4లక్షలకు పైగా ఎకరాల్లో సాగు చేయనున్నారు. కాగా ఇందులో సుమారు సగ బాగం కోవెలకుంట్ల, బనగానపల్లె సబ్ డివిజన్‌లలోనే పప్పుశనగ సాగవుతుండడం గమనార్హం. ఉమ్మడి జిల్లాలో పప్పు శనగ సాగును దృష్టిలో ఉంచుకొని లక్ష క్వింటాళ్లకు పైగా ప్రభుత్వం 40శాతం సబ్సీడీతో విత్తనాలను పంపిణీ చేసింది. సకాలంలో ఎరువులు, విత్తనాలు అందినప్పటికీ వరుణుడు కరుణించక పోవడంతో అన్నదాతలకు అందోళన తప్పడంలేదు. పప్పుశనగతో పాటు జొన్న, మొక్కజొన్న, వేరుశనగ, వరి, మిరప కంది, మినుము తదితర పంటలు జిల్లా వ్యాప్తంగా రైతన్నలు సాగు చేయనున్నట్లు అధికారుల గణాంకాల ద్వారా తెలుస్తోంది. రబీసాగు కోసం ఇప్పటికే పొలాల్లో లక్షలు విలువ చేసే ఎరువులు విత్తుకున్న అన్నదాత వరుణుడి కరుణ కోసం ఆకాశం వైపు ఆశగా ఎదురు చూస్తున్నాడు.

కొలిమిగుండ్ల, ప్రభాతవార్త :

• వివరాలు 2లో

## పడితరం బందు,బలగంకు ఆదికారి.. వత్తాసు ఏమిటి స్వామి..!?

శ్రీశైల మల్లన్న పడితరంలో పనిచేసే.. బందు, బలగంకు దేవస్థాన ద్వితియశ్రేణి ఆదికారి వత్తాసు పలుకడం ఏమిటి స్వామి...? వివరాల్లోకి వెళితే శ్రీశైలం పడితరంలో బందు... బలగం, చక్రం తిప్పుతున్న కాంట్రాక్టు ఉద్యోగి...? చోధ్యం చూస్తున్న అదికార యంత్రాంగం అన్న కథనంను ప్రభాతవార్త ఈ నెల 15 వ తేదిన వెలువరించిన సంఘతి పాఠకులకు విధితమే. పడితరం కాంట్రాక్టు ఉద్యోగిపై కథనం ప్రచురించితే ప్రభాతవార్తపై క్షేత్ర ద్వితియశ్రేణి అదికారి పూనకం వచ్చినట్లు ఊగిపోయాడు. పడితరం గురించి వార్త కథనం ఎలా రాస్తావు...? అంటూ కసుబుసూ లాడుతూ ప్రబాతవార్తతో వాగ్వివాదంకు దిగడంతో సహచర ఉద్యోగులు నివ్వేరపోయినట్లు ఉండిపోయారు. పడితరంలో బందు, బలగం ఉంటారు ఏమి ఉండకూడదా...? అంటున్న మాటల వేనుక అంతర్యం ఏమిటన్నది వెలుగు చూడాల్సిఉంది.ఓ కాంట్రాక్టు ఉద్యోగి ఏండ్ల తరబడి తిష్టవేసి ఉన్నా,బందు,బలగంను పడితరం,లడ్డూ విక్రయాల్లో ఏర్పరచుకోని ఉన్నా దేవస్థాన నిబంధనలు సరిగానే ఉన్నట్లుగానే వంతు పలుకుతూ ఉండడం గమనార్హం.క్షేత్ర ద్వితీయస్థాయి అదికారికి ఓ కాంట్రాక్టు ఉద్యోగిపై అంత ప్రేమేందుకో అన్న సందేహాలు క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది.

• వివరాలు 2లో



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్27, ప్రభాతవార్త** దేవదాయ దర్మదాయశాఖ కమీషనర్ ప్రతి మూడు నెలలకు ఒకసారి శాశ్వత ఉద్యోగులు మొదలుకోని,కా ంట్రాక్టు,అవుట్ సోర్సింగు ఉద్యోగులతో సహ రోటేషన్ పద్ధతిన బదిలీలు నిర్వహించమని ఉత్తర్వులను వెల్లడిపరచడం జరిగింది. క్షేత్రంలో బదిలీల విషయంలో ఉన్నాతాదికారులు పారదర్శకత పాటిస్తే పడితరం కాంట్రాక్టు ఉద్యోగికి స్థాన చలనం ఎందుకు కల్పించడం లేదన్నది అదికారుల నుండి సమాదానం అంత గప్‌చుఫ్ అన్నట్లుగా ఉంది. దేవస్థానంలో కమీషనర్ ఉత్తర్వులను అదికారులు అమలు జరుపుతున్నారా...? లేదా...? అన్నది చూస్తే మచ్చుకైన కనబడుతుందా..? అన్నట్లు ఉద్యోగుల్లో గుసుగుసలు వినబడుచున్నాయి. ఈ కాంట్రాక్టు ఉద్యోగి నుండి క్షేత్ర యంత్రాంగంకు మొతా సరఫరా ఏమైన జరుగుతుందా...? అనేది వెల్లడికావాల్సి ఉంది. ఓ కా ంట్రాక్టు ఉద్యోగి విషయంలో నిబందనలు పాటించడంలేదని కథనం ప్రచురిస్తే ఓ ద్వితీయశ్రేణి ఆదికారి చిందులు



## ఢమరుకనాదంతో.. దద్దరిల్లిన దేవరగట్టు..!

- రెండు జరికలకే ఇనుపగొలుసును తెంపిన గొరవయ్య బళ్లూరు గాదిలింగప్ప
- భక్తులను విశేషంగా ఆకట్టుకున్న గొరవయ్యల నృత్యాలు, దేవదాసినిల నృత్యం

**ఆలూరు/హొళగుంద, అక్టోబరు 27, ప్రభాతవార్త**

రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి దసరా బన్నిఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం జరిగిన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మ నూరు శ్రీనివాసులు ఆద్వర్యంలో సింహాసన దేవాలయంలో కొలువుదీరిన శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు అర్చకులు,వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంధ్రా,కర్ణాటక రాష్ట్రాలకు చెందిన గొరవయ్యలు గురువారం సాయంత్రమే పెద్దసంఖ్యలో దేవరగట్టుకు చేరుకున్నారు. ఉదయం సింహసన దేవాలయం ముందు పిల్లనగ్రోవి ఊదుతూ, గిన్నెలో భక్తులు వేసిన పాలు తాగుతూ వారు విన్యాసాలు, నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. బల్లూరు గ్రామానికి చెందిన గొరవయ్య గాదిలింగప్ప దుర్రుగోబరాక్.. దుర్రు గొబరాక్..అంటూ అశేష భక్తజనుల మధ్య రెండు జరికలకే ఇనుపగొలుసును తెంపడంతో దేవరగట్టు ప్రాంగణం మాలమల్లేశ్వర స్వామి నామస్మరణతో మారుమోగిపోయింది. సాయంత్రం 4గంటలకు దేవదాసినుల క్రీడోత్సవం, వసంతోత్సవం కార్యక్రమాలను భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను ఎత్తైన గిరికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమాలను తిలకించడానికి ఆంధ్ర,కర్ణాటక, మహారాష్ట్ర,తమిళనాడు రాష్ట్రాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు. వచ్చిన భక్తాదులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో హొళగుంద ఎస్ఐ శ్రీనివాసులు,ఎస్ఐలు నాగేంద్ర, రమేష్‌బాబు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## జిల్లాపోలీస్ కార్యాలయంలో ఆయుదాల ప్రదర్శన



**నంద్యాల క్రైం, అక్టోబరు 27, ప్రభాతవార్తః** పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయుదాల ప్రదర్శన కార్యక్రమం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి నిర్వహించారు. ఆయుదాల ప్రదర్శనపై పాఠశాల విద్యార్థులతో వివిధ రకాల ఆయుధాలు, పోలీస్ పరికరాలు వాటి పనితీరు గురించి జిల్లా ఎస్పీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆత్మరక్షణ కోసం వాడే పరికరాలు మాత్రమే చూడాలన్నారు. ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, డిఎస్పీ రంగముని, ఆర్ఐలు సుధాకర్, మంజునాథ్, ఆర్ఎస్ఐలు అల్లావుద్దిన్, దాదాపీరా హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఏ ఒక్క రైతుకు అన్యాయం జరిగినా.. పెద్ద ఎత్తున ధర్నాలు, దీక్షలు చేస్తాం

- జిల్లా కలెక్టరును కలిసి మాజీమంత్రి అఖిలప్రియ

**నంద్యాల, అక్టోబరు 27, ప్రభాతవార్త ప్రతినిధిః**

ఏ ఒక్క రైతుకు అన్యాయం జరిగినా పెద్ద ఎత్తున ధర్నాలు, దీక్షలు చేస్తామనం మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. కెసికెనాల్ రైతుల సాగునీటి కోసం నంద్యాల జిల్లా కలెక్టరును కలిసి రైతుల సాగునీటి సమస్యలను పరిష్కరించాలని కలెక్టరు కోరారు. దొర్నిపాడులో ప్రజా సమస్యలు తెలుపుకునేందుకు స్పందన కార్యక్రమం ఏర్పాటు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ ఏర్పాటు చేశారు. కలెక్టరు సంబంధిత అధికారులు మాత్రమే కూరోచ్చవాల్సిన స్పందన కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే కూర్చుంటారు అని మాజీ మం త్రి భూమా అఖిలప్రియ ప్రశ్నించారు. 2003లో రైతులకు ఇలాగే కష్టం వస్తే భూమా నాగిరెడ్డి,శోభానాగిరెడ్డి చంద్రబాబు నాయుడుతో కోట్లాడి రైతులకు న్యాయం చేశారు. ప్రజల కోసం కాదు మీరు పనిస్తుంది. కమిషన్ల కోసం మీరు పనిచేస్తున్నారని ఎమ్మెల్యేను ఘాటుగా విమర్శించారు. రైతులు కూడ ఏమన్నా కమిషన్ ఇవ్వాలో చెప్పండి చందాలు వేసి ఇస్తాం అప్పుడైనా మీకు రైతు సమస్యలు కనబడతాయోమని అని ఆళ్లగడ్డ ఎమ్మెల్యేకు చురకలు అంటించారు. రైతులకు సాగునీరు తెప్పించడానికి మీకు చేతకాకపోతే పక్కన కూరోచ్చండి మేం ఎలా తెప్పించుకోవాలో చూపిస్తాం మాజీ మంత్రి పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి వస్తే వర్షాలు వస్తాయి రైతు రాజు అవుతారని అన్నారు. మరి రైతులకు సాగునీటి కష్టం వస్తే ఎందుకు పటిట్టించుకోలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సంవత్సరం క్రితం ఆళ్లగడ్డకు వచ్చి ఆళ్లగడ్డకు రూ.100 కోట్లు ఇస్తామని చెప్పారు ఇంతవరుకు కోటి రూపాయలు కూడ తీసుకురావడానికి ఆళ్లగడ్డ ఎమ్మెల్యేకు చేతకాలేదన్నారు. ఈమె వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం..!

**- నవరత్నాల ద్వారా ప్రతిఒక్కరికి లబ్ది : మంత్రి గుమ్మనూరు జయరాం**

**ఆస్పరి, అక్టోబరు 27, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే తీర్చిదిద్దడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గ్రామంలో సర్పంచ్ గూళ్యం హరికృష్ణ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జెసిఎస్ కన్వినర్ బసవరాజు,ఎంపిటిసి మౌనికల ఆద్వర్యంలో మంత్రి గుమ్మనూరు జయరాంకు డ్రమ్స్‌తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చికిత్స రూములను పరిశీలించి మంత్రి జయరాం డాక్టర్లతో వైద్య పరీక్షలు నిర్వహించుకుని బిపి,షుగర్ చెక్ చేయించుకున్నారు. అనంతరం చికిత్స కోసం వచ్చిన వారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్ర ప్రజల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష ప్రవేశపెట్టడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. ప్రజా ఆరోగ్య రంగంలో జగనన్న సురక్ష పాత్ర,జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. నవరత్నాల ద్వారా ప్రతిఒక్కరికి లబ్ది చేకూరిందన్నారు. అమ్మఒడి ద్వారా విద్యార్థులకు,చేయూత ద్వారా మహిళలకు లబ్ది చేకూరుతుందన్నారు. చంద్రబాబునాయుడు 40ఏళ్ల రాజకీయంలో 14సం॥లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజల కోసం చేసిందేమీ లేదన్నారు. చంద్రబాబు 40ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని చెప్పుకోవడం తప్ప రాష్ట్ర ప్రజల మేలు కోరిందేమీ లేదన్నారు. 2019ఎన్నికల్లో జగనన్నకు ఒక్కఓటు వేయడంతో రాష్ట్ర ప్రజల కోసం ఇన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. 2024లో రెండో ఓటు వేస్తే రాష్ట్ర ప్రజలు,గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. వైద్యులు




మారుతికుమార్,కల్పన,గీతామాధురి, మాధవిలతలు దాదాపు 400మందికి వైద్య పరీక్షలు నిర్వహించి సేవలందించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు వైకాపా ఇంచార్జ గుమ్మనూరు నారాయణస్వామి,సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్థన్, ఎంపిపి భర్త రామాంజనేయులు,దేవనకొండ జడ్పిటిసి కిట్టు,కెడిసిసి జిల్లా డైరెక్టర్ మూలింటి రాఘువేంద్ర, ఆస్పరి,ఆలూరు మండల కన్వినర్లు పెద్దయ్య, వీరేష్,కోకన్వినర్ పురుషోత్తమ్‌రెడ్డి,సొసైటీ సిఈఓ అశోక్‌నాయుడు, నాయకులు తిమ్మప్ప,తెవుల ప్రకాష్‌యాదవ్,అంజినేయ,నాయుడు,సిడిపిఓ నిర్మల దేవి, ఆయా శాఖల అధికారులు,సచివాలయ సిబ్బంది,వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకం



**కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 27, ప్రభాతవార్తః** సమాజంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకమని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ టీజీ భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని బుధవారపేటలో మాజీ కార్పొరేటర్ పామన్న పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీ భరత్ పాల్గొని కార్మికులకు చీరలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజల కోసం పనిచేసే విభాగాల్లో అతికష్టమైంది శానిటేషన్ విభాగ ం అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు వాడవాడలు శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాలు కాపాడేందుకు కష్టపడుతున్నారన్నారు. తమ ప్రభుత్వం వస్తే పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం కాపాడేందుకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన కిట్లను అందిస్తామన్నారు. ఈసందర్భంగా స్థానికులు టీజివి కుటుంబం స్థానికంగా ఉన్న ఆలయానికి విరాళం ఇచ్చిన విషయాన్ని టీజీ భరత్‌కు గుర్తుచేశారు. రాజకీయాలకు అతీతంగా తాము 40 సంవత్సరాలు ప్రజాసేవ చేస్తున్నట్లు భరత్ తెలిపారు. అధికారంలో ఉంటే మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. తాను గెలిచిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో నేతలు జేమ్స్, రామయ్య, రామకృష్ణ బాబు, వినయ్, చంద్రశేఖర్, భార్గవ్, సత్యనారాయణ, హరిబాబు, గిరి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కొండలను తవ్వేస్తున్న.. ఎర్రమట్టి రాబందులు

- కొందరిపైనే చిందులు వేస్తున్న రెవెన్యూ అధికారులు
- మరికొందరిని చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు

**ఆదోని రూరల్, అక్టోబరు 27, ప్రభాతవార్త**

ఎర్రమట్టి రాబందులు కొండలను తవ్వి ఎర్రమట్టిని అమ్ముకుని వేలకు వేలు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండ ఎర్రమట్టి ఎక్కడ కనిపిస్తే అక్కడ తవ్వి సొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవల కాలంలో పట్టణ సమీపంలోని నల్లకొండను మరో రుషికొండగా మార్చిన విషయం పాఠకులకు విధితమే. అదేవిధంగా పట్టణంలో నల్లకొండ మార్గంలో ముందుకెళితే ఇస్వి కొండల్లో ఎర్రమట్టి మాఫీదారులు ఏకంగా ఇటాచీ వాహనంతో తవ్వి కొన్ని ట్రాక్టర్లను పెట్టి ఎర్రమట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. రహదారి పక్కనే ఇంతతతంగం జరుగుతున్నా అధికారులు మాత్రం మాకేం తెలియదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారా..లేక తెలియదా..అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సంగతి పక్కనపెడితే కొండలను తవ్వి ఎర్రమట్టిని అమ్ముకుని సొమ్ము చేసుకుని వేలకు వేలు జేబులు నింపుకుంటున్న ఎర్రమట్టి మాఫీదారులపై రెవెన్యూ అధికారులు మాత్రం తమకేం తెలియదన్నట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే రెవెన్యూ అధికారులు కొందరిపైనే చిందులు వేస్తున్నారని..మరికొందరిని చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

మా దృష్టికి రాలేదు :- ఈ విషయమై తహశీల్దార్ వెంకటలక్ష్మిని ప్రభాతవార్త వివరణ కోరగా ఎర్రమట్టి తరలించే విషయం తమ దృష్టికి రాలేదని తెలిపారు. అలాంటివి జరుగకుండ చూస్తామని తెలిపారు.






## ప్రభుత్వం విధ్యా,వైధ్యంపై దృష్టి సారించడం ఆబినందనీయం:సిబిఐ మాజీ జెడి లక్ష్మినారాయణ

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్27, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం విధ్యా,వైద్యంపై ప్రత్యేక దృష్టిసారించడం అబినందనీయం అని సిబిఐ మాజి జెడి లక్ష్మినారాయణ వ్యాక్యనించారు.శ్రీశైలంప్రాజెక్టు సుండిపెంట కాలనీలో గల ప్రభుత్వ ప్రాజెక్టు హైస్కూల్ 60 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన శుక్రవారంనాడు శ్రీశైలంలోని జెడ్‌పిహెచ్ హైస్కూల్ నందు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గోనడం జరిగింది. జగనన్న సురక్ష కార్యక్రమంలో శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మేల్యే శిల్పాచక్రపాణిరెడ్డి పాల్గొన్నారు.ఈ జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడి లక్ష్మినారాయణ మాట్లడుతూ ఏ ప్రభుత్వం అయితే విధ్యా,వైధ్యంను పట్టించుకుంటున్నదో అప్రాంతంలోని ప్రజలు ఆనందంగా ఉంటారని అన్నారు.ఈ ప్రభుత్వ నాడు-నేడు కార్యక్రమం ఎద్దైతే ఉందో స్కూల్స్‌లో చాల మార్పులు తీసుకురావడం జరిగిందని,నేను చదువుకున్న స్కూలు కూడా చాల మార్పులు జరిగాయని అన్నారు.ఈ క్రమంలోనే పిల్లలకు మధ్యహ్నం బోజనం ఏర్పాటు చేయడం,రాగిజావా వంటివి కూడా ఇవ్వడం ఇటువంటి అన్ని పోషాకాహరాలను అందించడం అన్నది ప్రభుత్వం



భాధ్యత అన్నారు.మనం సంపాదించింది అంతా మనదగ్గర ఉంటే మనం కూడా మన ఆర్థిక స్తోమత పెరుగుతుందని ప్రభుత్వ అలోచన అని అన్నారు. జగనన్న సురక్ష కారక్యక్రమం ద్వారా ప్రజలను పిలిచి వారికి ఏవైతే ఆరోగ్య సమస్యలు ఉంటాయే వాటి నుండి వెలికితీసుకురావడం ఇటువంటి వన్ని ఈ ప్రభుత్వ కృషి చేయడం మనమందరం అబినందించ దగ్గ విషయం అన్నారు.కంప్యూటర్‌లో మీ నెంబర్ కొడితే మీ యొక్క ఆరోగ్య పరమైన హిస్టిరి అంతా బయటకు వస్తుందని టెక్నాలజీని ఉపయేగించుకోని చెస్తున్న ఓ అద్భుతమైన విషయం అన్నారు.ఎప్పుడైతే మనిషి ఆరోగ్యం బాగుటుండో అప్పుడు మనిషి ఆనందం ఉంటాడు, ఎప్పుడైతే మనిషి అరోగ్యం బాగుటుండో మనిషి ఆలోచనలు బాగుంటాయి,మనిషి అలోచనలు ఏప్పుడైతే బాగుంటాయే మనిషి ఆశయాలు బాగుంటాయని, ఏప్పుడైతే మనిషి ఆశయాలు బాగుంటాయే ఆ మనిషి ఆచరణ బాగుంటుంది,ఎప్పుడైతే ఆ మనిషి ఆచరణ బాగుటుందో అ వ్యక్తి యొక్క అబివృద్ధి జరుగుతుందని కాబట్టి వ్యక్తి అబివృద్ధి చేందాలంటే మొదట కావాలసింది ఆరోగ్యం అటువంటి ఆరోగ్యంపైన ప్రదానంగా శ్రద్ద వహించాలని వివరించారు.జగనన్న సురక్ష కార్యక్రమంకు ఏమ్యేల్యే శిల్పా చక్రపాణిరెడ్డి నన్ను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్బంగా ఏమ్యేల్యే శిల్పాచక్రపాణిరెడ్డి మాజి సిబిఐ జెడి లక్ష్మినారాయణను శాలువతో సత్కరించారు.అనంతరం జెడి లక్ష్మినారాయణ జగనన్న సురక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం మండల తహశీల్దార్ రాజేంద్రసింగ్,శ్రీశైలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆదికారి రవింద్రరెడ్డి,శ్రీశైలం పిహెచ్‌సి వైధ్యులు సోమశేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలకతీతంగా ముందుకు తీసుకెళ్లాలి -మాజీ ఎంపీ టీజీ వెంకటేష్



**కర్నూలు విద్య, అక్టోబరు 27,ప్రభాతవార్త:** దేశంలోని ఏసంస్థకు లేనివిధంగా 100 సంవత్సరాలు చరిత్ర ఉన్న ఆర్యవైశ్య మహాసభ కార్యక్రమాలను రాజకీయ పార్టీలకు అతీతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆర్యవైశ్య మహాసభ గౌరవ చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యులు టీజి వెంకటేష్ సూచించారు. నగరంలో తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గానికి ఆయన నియామక పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ ఎపీ టీజీ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభకు 100 సంవత్సరాల చరిత్ర ఉందని వివరించారు. ఈమహాసభకు దివంగత మాజీ ముఖ్యమంత్రి కోణిజేటి రోశయ్య అధ్యక్షుడిగా ఉండి సంస్థ గౌరవాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. ఆర్యవైశ్య మహాసభ సేవాదృక్పదంతో తన కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఇందులో భాగంగానే సంస్థకు చెందిన వసతి గృహాల్లో ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారు కూడ అవకాశం కల్పించిందని వివరించారు. అన్ని కులాల్లో మమేకమై ఆర్యవైశ్య మహాసభ అందరు కలిసిపోయే విధంగా పనిచేస్తుందని చెప్పారు. ఈలాంటి సంస్థకు గత నాలుగు సంవత్సరాలుగా ఎన్నికలు జరగలేదని ఒకవ్యక్తి నామినేటెడ్ ప్రసిడెంట్ ఉంటూ కార్యక్రమాలు చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభకు రాజ్యాంగ బద్దంగా ఎన్నికలు నిర్వహించాలని తాను సూచించానని వివరించారు. ఇదే క్రమంలో రాజ్యాంగబద్దంగా ఎన్నికలు నిర్వహించిన నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగిందని చెప్పారు. ఆర్యవైశ్య మహాభ నూతన కార్యవర్గంలో అన్ని జిల్లాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించామని చెప్పారు. అనంతరం ఆర్యవైశ్యమహాసభ నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ గౌరవాన్ని పెంచెవిధంగా కార్యక్రమాలను రూపొందించి ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు చిన్నరామ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి షణ్ముఖరావు, కోశాధికారి శ్రీను, ఉపాధ్యక్షులు విట్టా రమేష్, చీమకుర్తి బద్రినాద్, ఈ సి మెంబర్లు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మద్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపిడిఓ

**పత్తికొండ,అక్టోబరు 27,ప్రభాతవార్త :** మండల పరిధిలోని హోసూరు గ్రామంలోని రెండు ప్రైమరీ పాఠశాలలు, జడ్పి హైస్కూల్‌లో ఎంపిడిఓ కవిత శుక్రవారం మద్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మూడు పాఠశాలల్లో మద్యాహ్న భోజనంలో నీళ్లచారు ఉండడంతో వంట ఏజెన్సీలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ఎంతో ఖర్చు చేస్తుందని అయితే ఈ పాఠశాలల్లో వంట ఏజెన్సీల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులకు మంచి భోజనం అందడం లేదన్నారు. ఎంఈఓల నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థులకు మద్యాహ్న భోజనం సక్రమంగా అందడం లేదని నీళ్లచారు చేసిన వంట ఏజెన్సీలపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

## దేవరగట్టులో మృతిచెందిన కుటుంబానికి చెక్కు పంపిణీ

**ఆస్పరి,అక్టోబరు 27,ప్రభాతవార్త :** దేవరగట్టు మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాన్ని తిలకించేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు చెట్టు విరిగి మీద పడడంతో గణేష్(17) మృతిచెందిన విషయం విధితమే. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం చొరవ తీసుకుని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కలెక్టర్ సృజన మృతిచెందిన కుటుంబాలకు రూ.1లక్ష చెక్కును పంపిణీ చేయాలని మంత్రి జయరాం చేతుల మీదుగా మృతిచెందిన కుటుంబ సభ్యులకు చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ ఈ విషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్లగా సిఎం వెంటనే స్పందించి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేయాలని చెప్పారని ప్రతి కుటుంబానికి జగనన్న పెద్దకొడుకుగా అండగా ఉన్నాడని,ఆ కుటుంబానికి ఇంకా అవసరమైన సాయం ప్రభుత్వం ద్వారా అందేవిధంగా చూస్తానని మంత్రి గుమ్మనూరు జయరాం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మృతుని తల్లిదండ్రులు హుసేని,గాదన్న,సొసైటీ చైర్మన్ గోవర్థన్,కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర,ఎంపిపి భర్త రామాంజనేయులు,కన్వీనర్ పెద్దయ్య,తహశీల్దార్ కుమారస్వామి,ఎంపిడిఓ రాణెమ్మ,ఆలూరు తహశీల్దార్ రామాంజనేయులు,విఆర్‌ఓ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘీక కార్యకలాపాలకు అడ్డుకట్ట

**నంద్యాల క్రైం, అక్టోబరు 27,ప్రభాతవార్త:** అసాంఘీక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశించారు. శుక్రవారం తాలూక పిఎస్ అర్బన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు తదితర విషయాలపై ఎస్పీ పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రౌడీషిటర్స్ అనుమానిత అపరిచిత కదలికలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని అదేశించారు. ప్రజల ప్రశాంతతకు భంగం వాటిల్లే చర్యలకు పాల్పడే వారిపై ఉపేక్షించేది లేదని అదేశించారు. స్టేషన్ పరిధిలో ఎల్లవేలల ప్రశాతంగా ఉండాలని ఎలాంటి కార్యకలాపాలు జరగకుండా చూడాలని ఎస్పీ అదేశించారు. నిందితులను పట్టుకోవడంలో అధునాతన సాంఘీకేతికతలను ఉపయోగించాలని ఎస్పీ అదేశించారు. ప్రజలు శాంతియుతంగా జీవించాలని తెలిపారు. ప్రజాసమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చట్టపరిధిలో చర్యలు తీసుకోవాల్సివస్తోందని ఎస్పీ తెలిపారు. సమస్యలను శాంతియుత పరిష్కార మార్గంలో పరిష్కరించాలని ఎస్పీ అదేశించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులను మర్యాదపూర్వకంగా గౌరవించాలి. బాధితులు కంప్లేంట్ ఇచ్చే విషయంలో క్షుణ్ణంగా పరిశీలించి న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్పీ సిసి నాగరాజు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## వలసలు నివారించడంలో పాలకులు విఫలం

**ఆదోని రూరల్,అక్టోబరు 27,ప్రభాతవార్త :** వర్షాలు లేక కరువు ఏర్పడడంతో వలసలు వెళుతున్న వ్యవసాయ కూలీలను అదుపు చేయడంలో పాలకులు విఫలం చెందారని సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావి రాజు అన్నారు. బికెఎంయు రాష్ట్ర సమితి పిలుపుమేరకు శుక్రవారం మండలంలోని దొడ్డనగేరి గ్రామంలో సచివాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గంగన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లుబావి రాజు మాట్లాడుతూ భూమిలేని నిరుపేదలు వ్యవసాయ కూలీలుగా దినసరి వేతనంతో పనిచేస్తూ జీవనం సాగించేవారన్నారు. ఈ ఏడాది అనావృష్టి ఏర్పడడంతో వ్యవసాయ రంగమే కుదేలైందని దీంతో ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లి జీవనం సాగిస్తున్నారన్నారు. కూలీలకు ఉపాధి పనులు కల్పించి ఆదుకోవాల్సిన పాలకులు,అధికారులు నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. తక్షణమే కూలీలకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డనగేరి గ్రామ కార్యదర్శి ఉరుకుందు,ముని,జిల్లా సమితి సభ్యులు షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ మీట్ కంలో పాల్గొనండి

**కర్నూలు న్యూసిటి, అక్టోబరు 27,ప్రభాతవార్త:** మీట్ కం సెలెక్షన్ డిసెంబరు 8,9,10 తేదిల్లో తిరుపతి నందు జరగబోవు స్టేట్ మీట్‌లో పాల్గొనడానికి కర్నూలు నందు ఉమ్మడి జిల్లాల సెలెక్షన్ జరుగుతుంది. అసక్తి గల వారు 35 సంవత్సరాల నుండి 95 ప్లస్ సంవత్సరాల వరకు పాల్గొనవచ్చని ఇందులో ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్స్ అన్ని ఉంటాయి. ఈనెల 29న పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల వెంకయ్యపలె నందు జరుగుతాయని పాల్గొనదలిచిన వారు అధార్‌కార్డు, ఎంట్రీ ఫీజు తీసుకురావాలన్నారు. ఉదయం 9 నుంచి సెక్రెటరీ, ప్రసిడెంట్, ట్రెజరీలకు రిపోర్టు చేసుకోవాలని ప్రసిడెంట్ పాండురంగారెడ్డి, సెక్రెటరీ రవికుమార్‌లు తెలిపారు.

## డిప్యూటి తహశీల్దార్, విఆర్వోను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టరు

**నంద్యాల, అక్టోబరు 27,ప్రభాతవార్త ప్రతినిధి:** రెవిన్యూ రికార్డులో అక్రమంగా భూములను నమోదు చేసిన డిప్యూటి తహశీల్దార్ వై శ్రీనివాసులును సస్పెండ్ చేస్తు ఉత్తర్వులు జారీచేశామని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ శుక్రవారం తెలిపారు. ఆత్మకూరు పట్టణంలో చెన్నకేశవస్వామి ఆలయానికి సంబంధించిన సర్వేనం.929లో 10.04 ఎకరాల విస్తీర్ణ దేవాలయ భూములను రెవిన్యూ రికార్డులో తారుమారుచేసిన డిప్యూటి తహశీల్దార్ వై శ్రీనివాసులను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. అలాగే ఇందుకు పాల్పడిన 80 మంది బన్నూరు విలేజ్ అఫీసర్ వెంకటరమణను కూడ సస్పెర్‌చేస్తు ఉత్తర్వులు జారీచేయడంతో పాటు వీరిపై క్రిమినల్ కేసులు కూడ నమోదుచేసినట్లు తెలిపారు.

## రోడ్డుప్రమాదంలో గోవర్దనగిరి ఇంజనీర్ అసిస్టెంట్‌కు తీవ్రగాయాలు

**వెల్దుర్తి,అక్టోబర్27,ప్రభాతవార్త :** మండలపరిధిలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామసమీపంలో జాతీయరహదారిపై కర్నూలు వైపున శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వెల్దుర్తి మండలం గోవర్దనగిరి సచివాలయం-1లో విధులు నిర్వహిస్తున్న ఇంజనీర్ అసిస్టెంట్ చిన్నరాజుకు తీవ్రరక్తగాయాలు అయిన సంఘటన చోటుచేసుకుంది.హైవేపెట్రోలింగ్ పోలీసుల సమాచారం మేరకు విధులు ముగించుకొని స్వగ్రామమైన ఉలిందకొండకు తన మోటర్‌బైక్‌పై బయలుదేరిన చిన్నరాజు బొమ్మిరెడ్డిపల్లి గ్రామం దాటాక జాతీయరహదారిపై ముందుగా వెళ్తున్న ఐచర్ వాహనాన్ని అదుపతప్పి ప్రమాదవశాత్తు ఢీకొట్టినట్లు సమాచారం.దీంతో అతని ముఖంపై తీవ్ర రక్తగాయాలు అయ్యాయి.అతని నోరు,చెవి,ముక్కులో సైతం రక్తం వచ్చినట్లు తెలిసింది.ఈ ప్రమాద విషయాన్ని హైవే పెట్రోలింగ్ పోలీసులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న అంబులెన్స్ పైలెట్ యూనిస్ బాష,సిబ్బంది అంబులెన్స్‌తో అక్కడకు చేరుకొని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి అతన్ని తరలించారు.అతనితో పాటు ఇంకా ఎవరైనా ఉన్నారో లేదో వివరాలు తెలియాల్సి ఉంది.క్షతగాత్రునికి కర్నూలు ప్రభుత్వవైద్యశాలలో వైద్యులు వైద్యచికిత్సలు అందిస్తున్నారు.ఇతను అపస్మారకస్థితిలోనే ఉన్నట్లు సమాచారం.

## డోర్ డెలివరీ పార్శిల్‌పై అవగాహన

**ఆదోనిలీగల్, అక్టోబర్27, ప్రభాతవార్త ;** ఆదోని ఆర్టీసీ డిపోలో శుక్రవారం డిపో మేనేజర్ మహ్మద్‌రఫి ఆధ్వర్యంలో సిబ్బందికి ఆర్‌టీసీ కార్గో సర్వీస్ (పార్శిల్) నూతనంగా ప్రవేశపెట్టిన డోర్ డెలివరీ పార్శిల్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సేవలు గురించి సిబ్బందికి వివరించారు. ప్రజలకు అతి తక్కువ సమయంలో ప్రాంతీయ (లోకల్) మరియు సుదూర ప్రాంతాలకు నమ్మకంగా, నాణ్యమైన, తక్కువ ధరకు సేవలు గురించి ప్రయాణికులకు మరియు ప్రజలకు వివరించి, బాధ్యతగా ప్రతి ఉద్యోగి కనీసం నలుగురి బంధువులకు, మిత్రులకు పార్శిల్ పంపించి సంస్థకు రాబడి పెంచాలని గుర్తు చేశారు. కావునా సిబ్బంది ప్రతిఒక్కరూ తమ విధులతో పాటు కార్గో, డోర్ డెలివరీ పార్శిల్‌ను బాధ్యతగా తీసుకొని సంస్థకు రాబడి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీఐ, ఎంఎఫ్, సూపర్‌ఐజర్లఉ, కార్గో ఇన్‌చార్జి పార్వతీశం, సిబ్బంది పాల్గొన్నారు.

## సీపీఎస్‌పై మాట తప్పి మోసం చేయడం అన్యాయం

**ఆదోనిలీగల్, అక్టోబర్27, ప్రభాతవార్త ;** అధికారంలోకి వచ్చిన వారంలోనే సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేస్తామని చెప్పిన సీఎం మాట తప్పి, జీపీఎస్ పథకాన్ని మంత్రిమండలిలో ఆమోదించి ఉద్యోగులను మోసం చేయడం తగదని ఎస్టీయూ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జి.వీరచంద్రయాదవ్ పేర్కొన్నరు. ఎస్టీయూ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జి.వీరచంద్రయాదవ్ శుక్రవారం మాట్లాడుతూ ప్రతిపక్షనేతగా పాదయాత్ర సమయంలో ఇడుపులపాయ నుంచి ఇచ్చాపురం వరకు అధికారంలోకి వచిచన వెంటనే వారం రోజుల్లో సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేస్తామని చెప్పిన మాటలు నీటిమాటల చందాన మారిపోయాయన్నరు. 30 సంవత్సరాలు ప్రభుత్వానికి, ప్రజలకు సేవచేసిన ప్రభుత్వ ఉద్యోగులు పదవీవిరమణ తర్వాత జీవితాలకు భద్రత కలిగించే పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వాల బాధ్యత అని చెప్పి ఇప్పుడు మాత్రం ఆరోజు అవగాహన లేక హామీ ఇచ్చామని చెబుతూ, మాటమార్చి ప్రత్యామ్నాయంగా తలాతోక లేని జీపీఎస్‌ను అమలు చేస్తామని చెప్పి కేబినేట్‌లో పెట్టి ఆమోదించడం సమంజసం కాదన్నారు. ఉద్యోగుల నోట్లో మ్టి కొట్టేలా వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరుపై ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆవేదనతో రగిలి పోతున్నారన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో జీపీఎస్‌ను అంగీకరించేది లేదన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని, జీపీఎస్ పథకాన్ని తెచ్చి దానిన్ని ఉద్యోగులపై బలవంతంగా రుద్ది, చేతులు దులిపేసుకోవాలనుకోవడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. 11వ పీఆర్‌సీ విషయంలో కూడా ఇదే మాదిరి కమిటీ నివేదిక బయటపెట్టకుండా బలవంతంగా పీఆర్‌సీని అమలు చేశారన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఎటువంటి హామీ ఇవ్వని మనకంటే చిన్న రాష్ట్రాలైన ఛత్తీస్‌ఘడ్, పంజాబ్, రాజస్థాన్, జార్ఖండ్, సిక్కిం లాంటి రాష్ట్రాలు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేస్తుంటే మన ప్రభుత్వం మాత్రం అది సాధ్యం కాదని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. ఇచ్చిన హామీ మేరకు ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

## మిరప పంటను ధ్వంసం చేసిన దుండగులు..



**కోసిగి, అక్టోబరు 27, ప్రభాతవార్త** వ్యయప్రయాసాలకోర్చి ఉన్న రెండు ఎకరాల్లో మిరపపంటను వేస్తే అది కాస్తా ఏపుకు వచ్చిన సమయంలో కొందరు దుండగులు చేతికి వస్తున్న మిరపపంటను పొలంలో పీకేసి ధ్వంసం చేసిన సంఘటన శుక్రవారం దుద్ది సమీపంలో చోటు చేసుకుంది.. కోసిగికి చెందిన దళితుడైన గడ్ల చిన్న ఈరన్న అనే రైతు దుద్ది సమీపంలోని ఎండపల్లి రెవిన్యూ గ్రామ పరిధిలో రెండు ఎకరాల్లో మిరపపంటను వేయడం జరిగింది.. కాగా ఈ మిరప పంట కోసం పొలంలో ఎంతో ఖర్చు చేసుకున్నాడు.. ముఖ్యంగా ఒక పొలంలో సూపర్ డీలక్స్ పంటను మరో ఎకరంలో త్రివేణి రకం పంటలను వేసి దాదాపు 5 లక్షల వరకు ఖర్చు చేసుకున్నాడు..గురువారం పొద్దుపోయే దాకా పొలంలోను ఉండి శుక్రవారం పంటను కోయాలని కూలీలను చేసుకునేందుకు ఇంటికి వచ్చాడు.. ఉదయం పొలంకు వెళ్లి చూడగా పొలంలో మిరప చెట్లు అన్ని పీకేసి ఉండడం కనిపించింది.. పంటలో భాగంగా మిరపపంట చేతికి వస్తున్న సమయంలో దీనిని ఓర్చుకోలేని గుర్తుతెలియని దుండగలు మిరపతో ఉన్న చెట్లను పొలంలో పీకేసారని బాధితుడు గడ్ల చిన్న ఈరన్న తెలిపారు.. కాగా తనకు ఎవరు కూడా శత్రువుల లేరని, అయితే తనకు తీవ్రంగా నష్టం కలిగించి వారిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు..

## డ్రాఫ్ట్ పబ్లికేషన్ క్లెయిమ్స్ అభ్యంతరాలను డిసెంబరు 9లోపు తెలపండి - జిల్లా కలెక్టరు

**నంద్యాల, అక్టోబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి:** ముసాయిదా ఓటర్ల జాబితాపై క్లెయిమ్స్‌ను అభ్యంతరాలను డిసెంబరు 9వ తేదీలోపు తెలియజేయాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన చాంబర్‌లో ప్రత్యేక ఓటర్ల సవరణ 2024 డ్రాఫ్ట్ పబ్లికేషన్, పోలింగ్‌స్టేషననల పెంపు తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ అదేశాల మేరకు ప్రత్యేక ఓటర్ల సవరణ 2024 డ్రాఫ్ట్ పబ్లికేషన్‌కు సంబంధించిన వివరాలను తెలియజేసేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించామన్నారు. అక్టోబరు 27వ తేది నుంచి డిసెంబరు 9వ తేది వరకు ముసాయిదా ఓటర్ల జాబితాకు సంబంధించిన ఏమైనా అభ్యంతరాలు, క్లెయిమ్స్ ఉంటే తెలియజేయాలన్నారు. వాటిని డిసెంబరు 26తేది నాటికి మొత్తం పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. జనవరి 5 నాటికి తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తామన్నారు. డి ఆర్వో పుల్లయ్య, బిజెపి తరుపున బ్రహ్మయ్య, వైసీపీ తరుపున అమృతరాజు, కాంగ్రెస్ పార్టీ తరుపున సయ్యద్ రియాజ్ బాష, టిడిపి తరుపున శివరామిరెడ్డి, సిపిఐఎం తరపున పూల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## రబీ ఆశలు అడియాశలేనా ..!

**(తరువాయి)** గత కొన్ని రోజులుగా కారు మబ్బులతో ఊరిస్తున్న వరుణుడు ఊసురు మనిపిస్తున్నాడు. దీంతో అన్నదాతల అందోళనలకు అవధులు లేకుండా పోయాయి. ఏక్షణాన్నైనా వరుణుడు కరుణంచక పోతాడా .. రబీ సాగు సాగక పోతుందా అన్న ఆశతో ఎదురు చూస్తున్నారు. మరోవైపు వర్షాలు కురవకపోయినా మొక్కబోని ధైర్యంతో అన్నదాత బీడు భూములుగా వదలలేక సాగు చేసి పెట్టుబడులను భూమిలో పాశాడు. బనగానపల్లె నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో వందలాది మంది రైతులు ఎకరానికి రూ.15వేలకు పైగా పెట్టుబడి పెట్టి పప్పుశనగ సాగు చేశారు. ఇప్పటికే మొలకెత్తిన శనగ వర్షం కోసం ఎదురుచూసే పరిస్థితి నెలకొంది. మరికొద్ది రోజుల్లో వర్షాలు కురవక పోతే కోట్లాది రూపాయాల నిధులు నేలపాలు అయినట్టేనని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. అయితే సాగుచేసిన పంటలు సైతం ప్రస్తుతం వర్షంకోసం పరితపిస్తుండడంతో అన్నదాతకు అందోళన తప్పడంలేదు. మరో వారం పది రోజుల్లో వర్షం వస్తే తప్ప పప్పుశనగతో పాటు ఇతర పంటలు గటెక్కె పరిస్థితి లేదని అన్నదాతలు అందోళన వ్యక్తంచేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని వ్యవసాయ సబ్ డివిజన్‌లలో రైతులు అత్యధిక విస్తీర్ణంలో పప్పుశనగ పంటను సాగుచేయడానికి సిద్ధమయ్యారు. రబీ సీజన్‌కు ముందు ఓ మోస్తారుగా కురిసిన వర్షాలతో రైతులు ఏంతో అశతో పప్పుశనగతో పాటు, కుసుమ, జొన్న, పెసర, మినుము తదితర పంటలను సాగుచేశారు. అయితే పంటలు సాగుచేసిన తరువాత వర్షం రాకపోవడంతో రైతులు అకాశం వైపు దిగాలుగా ఎదురుచూసే పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే నేల అరిపోవడంతో మొలకదశలో వున్న పంటలు వాడిపో పరిస్థితి వుందని రైతులు వాపోతున్నారు. మిట్ట ప్రాంత పొలాల్లో ఇప్పటికే మినుము, పెసర, జొన్న తదితర పంటలు ఎండిపోతున్నాయని రైతులు అవేదన చెందుతున్నారు. రైతన్నలు ఏంతో అశతో ఒక్కో ఎకరాకు రూ.15వేలకు పైగా పెట్టుబడులు పెట్టి సాగుచేసిన పప్పుశనగ రైతులు నిలువునా మినిగి పోయో పరిస్థితులు నెలకొన్నాయి. గతంతో పోల్చుకుంటే సాగు పెట్టుబడులు రెట్టింపు అయ్యాయని అన్నదాతలు వాపోతున్నారు. నవంబరులో వచ్చే తుఫాన్‌లతో నైనా శనగపంట గట్టెక్కక పోతుందా అనుకున్న రైతన్నకు ప్రస్థుత అంతా ప్రతికూల పరిస్థితులలే కనిపిస్తుండడంతో అన్నదాతలు మరింత అందోళన చెందుతున్నారు. ప్రతిఏటా వచ్చే సాంప్రదాయ తుఫాన్ కుడా మొహంచాటేయడంతో రైతులు తీవ్ర అవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఎటువంటి నీటి వనరులులేని కొలిమిగుండ్ల మండల రైతుల పరిస్థితి దారుణంగా వుందని వారు వాపోతున్నారు.

## పడితరం బందు,బలగంకు ఆదికారి.. వత్తాసు ఏమిటి స్వామి..!?

**(తరువాయి)** తోక్యాడంటే అందులోని అంతరార్థం,పరమార్థం ఏమి దాగిఉన్నదో...? ఆ శ్రీశైల మల్లన్న నిగ్గు తేల్చాల్సి ఉంది.క్షేత్రంలో ఎవరినోట విన్నా అ కాంట్రాక్టు ఉద్యోగిపై అదికారులు చూపుతున్న మక్కువ ఏంటో అన్నది ఉద్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది.క్షేత్రా యంత్రాంగంను అంతలా మచ్చికచేసుకోవడంలో అ కాంట్రాక్టు ఉద్యోగి చాకచక్యం ఏమిటో అన్న సందేహాలు కూడా ఉత్పన్నమవుతున్నాయి.క్షేత్ర యంత్రాంగం యొక్క బందం,కాంట్రాక్టు ఉద్యోగి యొక్క బందం బదిలీ అనే మాటే లేకుండా ఇంకెన్నాళ్లు కొనసాగుతుందో అ శ్రీశైల మల్లన్నకే ఎరుక.

## పంట నమోదు వివరాలు సరి చూసుకోండి



**వెలుగోడు,అక్టోబర్ 27,ప్రభాతవార్త:** మండలంలోని త్రి రైతు భరోసా కేంద్రంలో ఖరీఫ్-2023 పంట వివరాలన సోషియల్ ఆడిట్ కోసం ప్రదర్శించారని రైతులు సరిగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి పవన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం వెలుగోడు, మోత్కూరు గ్రామాలలో జొన్న, మినుము పంటలను ఆయన పరిశీలించారు.ఆయన మాట్లాడుతు ఖరీఫ్ పంట నమోదు పూర్తి అయిందని, రైతుల జాబితా నెల 27 నుంచి 29వరకు రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శంచనున్నట్లు ఆయన తెలిపారు. ఎమైన పొరపాట్లు ఉంటే గ్రీవెన్స్ రూపంలో ఆర్జీ అందజేసి సిబ్బందితో తెలుసుకోవచ్చునని ఆయన తెలిపారు. అన్ని గ్రామాలలో సోషియల్ ఆడిట్ జరిపించాలని వ్యవసాయ విస్తరణాధికార సిబ్బందికి తెలిపారు. ఈ కర్యక్రమంలో సిబ్బంది రామక్రిష్ణ, నాగలింగం తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు చిరస్మరణీయం

**నందికొట్కూరు,అక్టోబర్ 27,ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు చిరస్మరణయమని వక్తలు కొనియాడారు. శుక్రవారం నెహ్రూ యువ కేంద్రం కర్నూలు వారి ఆధ్వర్యంలో స్తానిక విజ్ఞాన జూనియర్ కళాశాలలో మేర మట్టి మేర దేశ్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతు 75 సంవత్సరాల భారత స్వాతంత్ర సంభరాల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మేర మట్టి మేరా దేశ్-అమృత్‌కలశ యాత్ర కార్యక్రమం భారతదేశంలో ప్రతి వ్యక్తిని ప్రతి కుటుంబాన్ని మరియు పౌరుడిని సామాజికంగా దగ్గర చేయడమే లక్ష్యంగా ఏర్పాటు చేశారన్నారు. అనంతరం భానుప్రకాష్‌రెడ్డి మాట్లాడుతు సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి భారతదేశం అంతట అన్ని గహాలు వార్డులు మరియు గ్రామాల నుంచి 7500లు కుండలలో మట్టి లేదా ధాన్యాన్ని సేకరంచడంతో ప్రారంభించి అక్టోబర్ 28 పుండి 30 వరకు న్యూఢిల్లీలో నిర్వహించే కార్యక్రమంతో ముగుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీఈ, యుగంధర్, మనోజ్, గణేష్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**:- తెలుగు రైతు సంఘం నాయకులు డిమాండ్**

**తుగ్గలి,అక్టోబరు 27,ప్రభాతవార్త :** తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి మనోహర్‌చౌదరి,టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన తుగ్గలిలో టిడిపి పార్టీ పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు తెలుగు రైతుసంఘం ఆద్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వర్షాలు లేక నష్టపోయిన రైతులకు పెట్టుబడి సహాయం కింద పంట నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలోని చెరువులన్నింటికీ హంద్రీనీవా జలాల ద్వారా నీటిని నింపాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిని తహశీల్దార్ రవికి అందచేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలుక ఉపాధ్యక్షుడు జొన్నగిరి బాలన్న,కొత్తూరు చక్రపాణి, ఎద్దులదొడ్డి సర్పంచ్ రాముల విజయ్,శ్రీనివాస్‌గౌడ్,మాజీ సర్పంచ్ వీరేష్‌గౌడ్, ఎర్రగుడి మాజీ సర్పంచ్ వెంకటస్వామి,తెలుగు మహిళా అధ్యక్షురాలు ఈరమ్మ,రాతన కృష్ణమూర్తిచౌదరి,బిసి సెల్ మండల అధ్యక్షుడు జొన్నగిరి సంఘాల కృష్ణ,లక్ష్మణస్వామి,మిద్దె రవి,మాజీ ఎంపిటిసి వల్లి వెంకటేష్,కృష్ణయ్య,రాంపల్లి శ్రీనివాసులు,డీలర్ తిమ్మప్ప,నల్లగుండ్ల రవి,మారెళ్ల మాజీ ఎంపిటిసి వెంకట్రాముడు,ఆవుల కృష్ణమూర్తితో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామార్థ్యంను పరిశీలించిన మండల విద్యాశాఖాధికారి సుభాన్

**పగిద్యాల, అక్టోబరు 27,ప్రభాతవార్త :** భారతదేశవ్యాప్తంగా నవంబరు నెల 3వ తేదీన 3,6,9 తరగతి విద్యార్థులకు ఇంగ్లీషు, లెక్కలు పరీక్షలు నిర్వహించి వారిసామర్థ్యం అంచనావేసేందుకు ప్రతిష్ఠాత్మకంగా కార్యక్రమం చేపట్టారు. భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిపేందుకు విద్యార్థులను ఆయాపాఠశాలలలో మోడల్‌ప్రాక్టీస్ చేయిస్తున్నారు. అందులో భాగంగా విద్యాశాఖాధికారి పి.సుభాన్ శుక్రవారం మండల కేంద్రమైన పగిద్యాల ఎపిమోడల్‌స్కూల్, జెడ్పీపాఠశాలను సందర్శించి విద్యార్థులు ప్రాక్టీస్ చేస్తున్నారా లేదా అనీ పరిశీలించారు. 3వ తరతగతి, 6వ తరగతి, 9వ తరగతి విద్యార్థులకు భారతదేశవ్యాప్తంగా నిర్వహించే విద్యార్థుల సామర్థ్యం మదింపుపై పరీక్షలు నిర్వహించి ఇంగ్లీషు, లెక్కల్లో విద్యార్థుల సామర్థ్యం బట్టి గ్రేడ్‌లను నిర్ణయిస్తారనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ తెలిపారు. ఎపి.పగిద్యాల మోడల్‌స్కూల్ , పగిద్యాల జెడ్పీపాఠశాలను సందర్శించి విద్యార్థులు ప్రాక్టీస్ చేస్తున్నారా లేదా అనీ పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నభోజన పథకం తనిఖీ చేశారు. మధ్యాహ్నభోజన నిర్వాహకులు మెనూ ప్రకారం పౌష్టికరమైన భోజనం విద్యార్థులకు పెట్టాలనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ ఆదేశించారు. ఎపి.మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ సుజన, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులను నిర్లక్ష్యం చేస్తున్న వైసిపి ప్రభుత్వం

**పెద్దకడుబూరు రూరల్,అక్టోబరు 27,ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తుందని మంత్రాలయం టిడిపి ఇంచార్జ తిక్కారెడ్డి మండిపడ్డారు. శుక్రవారం మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలో బాబుకు నేను కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే రైతులకు సాగునీరు సక్రమంగా,విద్యుత్ సక్రమంగా అందించకుండ నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఈ వైసిపి తుగ్లక్ పాలనను ఇంటికి పంపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి ప్రజలకు వివరిస్తూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మాటల ప్రభుత్వం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. రానున్న రోజుల్లో తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి,క్లస్టర్ ఇంచార్జ నరవ రమాకాంత్‌రెడ్డి,మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న,కురువ మల్లికార్జున,మీసేవ ఆంజనేయులు,తలారి అంజి,గవిగట్టు రాజశేఖర్,నల్లారెడ్డి,కురువ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కెజీబివీలో తాగునీటి శాంపుల్‌ను సేకరించిన జిల్లా ఏపిడెమియాలజిస్ట్ టీం

**తుగ్గలి,అక్టోబరు 27,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలోని కస్తూరిబా స్కూల్ నందు ఒక టీచర్ ఇద్దరు సిబ్బంది కలుషితమైన నీటిని తాగి గురువారం అస్వస్థతకు గురికావడం జరిగిందని అస్వస్థతకు గురైన వారికి తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు చికిత్స అందించడం జరిగిందని వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగానే శుక్రవారం కస్తూరిబా స్కూల్ నందు వైద్యాధికారి ప్రతిమ ఆద్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. కలుషితమైన నీరు తాగి ముగ్గురు అస్వస్థతకు గురయ్యారన్న విషయం తెలుసుకున్న జిల్లా అధికారులు జిల్లా ఏపిడెమియాలజిస్ట్ రమేష్,ఎంపిహెచ్ ఈఓ చలపతి,ఎంపిహెచ్ఎస్ మహేశ్వర్ ఆద్వర్యంలో కెజీబివీ పాఠశాలను పరిశీలించి ఆ పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బందిని,ఉపాధ్యాయులు,విద్యార్థులను అడిగి విచారించి నీటి శాంపుల్‌లను సేకరించి కెఎంసి కర్నూలు మెడికల్ కాలేజీకి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.

## కౌతాళం మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

**కౌతాళంరూరల్, అక్టోబర్27, ప్రభాతవార్త ;** కౌతాళం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, ఎల్లెల్సీ కెనాల్‌కు డిశంబర్ చివరి వరకు నీరు ఇవ్వాలని, తుంగభద్ర నదిపై మెళిగనూరు వద్ద వరద కాలువ నిర్మించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శులు వెంకటేశులు, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆటో జాతాను సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.వెంకటేశులతో ఆటో జాతాను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో కరువు ఛాయలు అలుముకున్నాయన్నారు. ఎల్ఎల్సీ నీరు చివరి ఆయకట్టకు అందడంలేదన్నారు. అధికారులు నవంబర్ 25కే బంద్ చేస్తామని అంటున్నారన్నారు. నీరు బంద్ అయితే వర్షాలు లేక కరువు వలసలు అధికమవుతాయని, ఎల్ఎల్సీ నీరు డిశంబర్ చివరి వరకు ఇవ్వాలన్నారు. కరువు, వలసలు నివారించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల నాయకులు ఉలిగయ్య, వెంకటేశులు, వీరేష్, సత్యప్ప, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వీరేష్, కేవీపీఎస్ మండల కార్యదర్శి మారయ్య, తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా అభివృద్ధికి కృషి చేద్దాం

**- వేల్పనూరులో తెదేపా నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం**

**వెలుగోడు, అక్టోబరు27,ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ అభివృద్ధికి కృషి చేద్దామని నంద్యాల పార్లమెంటరీ తెదేపా ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి,మాజి ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పిలుపునిచ్చారు.మండల పరిధిలోని వేల్పనూరు గ్రామంలో తెదేపా నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఆరాచక పాలన నడుస్తున్నట్లు తెలిపారు.వైకాపా అవినీతి పాలనను ఎండగడుతూ రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ పాలన అవశ్యకతను ప్రజలకు తెలియచేయాలన్నారు.రాబోయ ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు.

## వైఎస్సార్ బీమా అందజేసిన కొత్తపేట సర్పంచ్ రమణ

**బనగానపల్లెరూరల్,అక్టోబర్27,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ఇల్లూరుకొత్తపేట గ్రామానికి చెందిన పి.చిన్నమద్దిలేటి(45) అనే వ్యక్తి అకస్మాత్తుగా మృతి చెందడం జరిగింది.ఈ మేరకు ఇల్లూరుకొత్తపేట గ్రామ సర్పంచ్ గోరంట్ల వెంకటరమణ వైఎస్సార్ బీమా సొమ్మును శుక్రవారం చిన్నమద్దిలేటి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా గోరంట్ల వెంకటరమణ మాట్లాడుతూ ఈ బీమా సొమ్మును తక్షణ సహాయం కింద ప్రభుత్వం రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయడం జరిగిందని అదే విధంగా మిగిలిన సొమ్మును నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

## వైభవంగా శ్రీ చౌడేశ్వరిదేవి పల్లకిసేవ

**బనగానపల్లెరూరల్,అక్టోబర్27,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు శుక్రవారం సందర్భంగా అమ్మవారికి శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి వివిఎన్ రామానుజన్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అమ్మవారి ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి ఆలయ ప్రాంగణంలో భక్తుల సమక్షంలో వైభవంగా పల్లకిసేవ నిర్వహించారు.అదే విధంగా శ్రీ చౌడేశ్వరిదేవికి భక్తులు కుంకుమార్చనలు,ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చెంచు గిరిజనలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తాం

**మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా చొరవ తీసుకుంటాం : వైద్యశాల సూపరిడెంట్**



**ఆత్మకూరు అక్టోబర్27,ప్రభాతవార్త:** చెంచు గిరిజన మహిళ గర్బవతులకు, బాలింతలకు మెరుగైన వైద్యసేవలు అందించే విదంగా చొరవ తీసుకుంటామని ఆత్మకూరు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సూపరి డెంట్ డాక్టర్ రాయుడు, సీనియర్ సివిల్ సర్జన్ వెంకటరమణ, ప్రసన్నలక్ష్మిలు పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టానాత్మ కంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాని చేపట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యాశాలలో డాక్టర్లు అందుబాటులో ఉండి మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా వైద్యసేవలు అందిస్తామని తెలియజేశారు. గత రెండు రోజుల క్రితం వైద్యశాలలో డాక్టరుల నిర్లక్ష్యంతో సరైన వైద్యం అందక చెంచు గిరిజన పురిటి బిడ్డ మృతి చెందిన సంఘటనపై స్పందించారు. వేంపెంట చెంచు గూడెనికి చెందిన నాగేంద్రమ్మ గర్బవతికి అన్ని వైద్యసేవలు పరీక్షించి కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తున్న మార్గ మద్యలో విపరీతమైన నొప్పులు రావడంతో దగ్గరలోనే పాములపాడు ప్రభుత్వ వైద్యశాలలో బిడ్డకు జన్మనిచ్చిందని తెలియజేశారు. కష్టాంతారంగా ఉన్న సమయంలో బిడ్డకు జన్మనివ్వడంలో సరైన ఆక్సిజన్ అందకపోవడంతో పాములపాడు ప్రభుత్వ వైద్యశాలలోనే బిడ్డ మృతి చెందిన్నట్లు తల్లి నాగేంద్రమ్మ తెలిపారని వివరించారు. ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో అందుబాటులో డాక్టర్లు, ఉండడంతో ఎప్పటికప్పుడు బాలింతల, గర్బవతుల ఆరోగ్యజాగ్రత్తలపై పర్యవేక్షణ కొనసాగిస్తునే ఉంటామని వివరించారు. ఏవైన సమస్యలుంటే వైద్యాధికారుల దృష్టికి తీసుకోని వెంటనే రోగుల సమస్యలను పరిష్కరించే విదంగా చొరవ తీసుకుంటామని తెలియజేశారు.

# హిందూ-ముస్లింలు సోదరభావంతో మెలగాలి

**- ఘనంగా ఈద్గ ప్రారంభోత్సవం - రూ.10లక్షలతో ఈద్గ నిర్మాణం**



**ఆస్పరి, అక్టోబరు 27, ప్రభాతవార్త :** హిందూ-ముస్లింలు సోదరభావంతో మెలగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బిల్లేకల్ గ్రామంలో ఈద్గ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ముందుగా వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య మాట్లాడుతూ బిల్లేకల్ గ్రామంలో ముస్లిం సోదరులు రంజాన్, బక్రీద్ పండుగల సమయంలో ప్రార్థనలు చేసుకునేందుకు ఈద్గ లేకపోవడంతో మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని స్పందించిన మంత్రి జయరాం తహశీల్దార్‌తో మాట్లాడుతూ స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టాలని చెప్పడంతో ఆ గ్రామస్తులు స్థలాన్ని పోగు చేసుకుని ఈద్గను మంత్రి సహకారంతో నిర్మించుకున్నట్లు తెలిపారు. గ్రామస్తులు రూ.10లక్షలతో ఈద్గను నిర్మించుకుని మంత్రి గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. తమకు సహకరించిన మంత్రి జయరాంకు ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి జయరాం మాట్లాడుతూ గ్రామాల్లో హిందువులు, ముస్లింలు ప్రతిఒక్కరు అన్నదమ్ముల్లా కలిసిమెలసి ప్రతి పండుగను సంబరంగా చేసుకోవాలన్నారు. ఆలూరు నియోజకవర్గ ప్రజలందరికి నా సహాయ, సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రజలకు పనిచేయడమే నా లక్ష్యమన్నారు. రాష్ట్రంలో రథసారథి బాగుంటేనే గ్రామాలు, పట్టణాలు, జిల్లాలు అభివృద్ది చెందుతాయన్నారు. ముఖ్యమంత్రి అమలు చేసే పథకాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మంత్రి గుమ్మనూరు జయరాం, వైసిపి ఆలూరు తాలుక ఇంచార్జ్ నారాయణస్వామిలు ముస్లిం సోదరులతో కలిసి ఈద్గలో ప్రార్థనలు చేశారు. తదనంతరం మంత్రి జయరాం, సోదరుడిని శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, తహశీల్దార్ కుమారస్వామి, ఎంపిడిఓ రాణెమ్మ, సొసైటీ చైర్మన్ గోవర్ధన్, జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, ఎంపిపి భర్త రామాంజనేయులు, సొసైటీ సిఈఓ అశోక్, జెసిఎస్ కన్వీనర్ బసవరాజు, హనుమంతరెడ్డి, నాగరాజు, శివమూర్తి, తిమ్మప్ప, ప్రకాష్ యాదవ్, అంజినేయ, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పేదప్రజల ఆరోగ్యాలు బాగుండాలనే ..
# జగనన్న ఆరోగ్య సురక్ష

**:- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్**



**కర్నూలు రూరల్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పేదప్రజల ఆరోగ్యాలు బాగుండాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పంచలింగాల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని పేదప్రజల ఆరోగ్యాలు బాగుండాలని, వారికి ఆరోగ్య సేవలు అందించడానికి వైద్యులనే వారి గ్రామాలకు పంపి రాష్ట్రమంతా వైద్యసేవలు అందచేస్తున్నారన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించలేకపోయారని కేవలం పేదప్రజల అనారోగ్య సమస్యలు పాదయాత్రలో దగ్గరుండి చూడడం వలన, ముఖ్యంగా మహిళలు, వృద్దులు, వికలాంగులకు వైద్యసేవలందించడానికి వైద్య పరీక్షలు చేయడానికి వైద్యులను ప్రజల ముందరకే తీసుకొచ్చారన్నారు. గ్రామాల్లో అనారోగ్య సమస్యలతో భాదపడే వారికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. బిపి, షుగర్, గుండె జబ్బులు, కంటి, వినికిడి సమస్యలు, జీర్ణాశయంకు సంబంధించిన సమస్యలతో భాదపడే వారికి ఎమ్మెల్యే దగ్గరుండి వైద్య సూచనలు చేశారు. అనంతరం మహిళా శిశ్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. గర్బిణులు, బాలింతలు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల ఎంపిపి వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపిపి నెహెమ్యా, కర్నూలు మండల మాజీ ఉపాధ్యక్షుడు డి వాసు, పంచలింగాల గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, ఉల్చాల గ్రామ సర్పంచ్ విద్యాసాగర్, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటరీలు, అంగన్‌వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పటిష్టమైన ఓటరు జాబితాను తయారు చేస్తున్నాం

**- ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్**



**ఆదోని రూరల్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆదోని నియోజకవర్గ పరిధిలో స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024కు సంబంధించి పటిష్టమైన ఓటరు జాబితాను తయారు చేస్తున్నామని ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయం నందు సబ్ కలెక్టర్ అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ఆదోని నియోజకవర్గ ఓటరు జాబితాకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గంలో బూత్‌లెవెల్ స్థాయి అధికారులతో ఇంటింటి ఓటర్ల పరిశీలన చేయడం జరిగిందని అప్పుడు గుర్తించిన మార్పులు, చేర్పులు తొలగింపులకు సంబంధించిన లిస్ట్ తయారు చేసి త్వరలో సమగ్ర ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరిగిందన్నారు. ప్రచురించిన జాబితాకు సంబంధించిన దరఖాస్తులు, అభ్యంతరాలను 2023 డిసెంబరు 1 వరకు స్వీకరించడం జరుగుతుందని అందుకు సంబంధించిన పరిష్కారం డిసెంబరు 26నాటికి పూర్తి చేసి జనవరి 5, 2024న తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాలో ఏమైన పొరపాట్లను గమనించిన యడల వాటిని సంబంధిత బిఎల్ఓ, ఏఈఆర్ఓ, ఈఆర్ఓ ఎన్నికల అధికారి దృష్టికి తీసుకురావాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. అదేవిధంగా వెబ్‌సైట్, ఓటర్స్ హెల్ప్‌లైన్, మొబైల్ యాప్ ద్వారా పోలింగ్ కేంద్రాల వారిగా ప్రజలు/ఓటర్లు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు అయిందో లేదో చూసుకోవచ్చని ఈ విషయం కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. 2024 జనవరి 1 నాటికి 18సం॥ల వయసు ఉన్న యువతీ, యువకులు అర్హత కలిగిన ఓటర్లుగా నమోదు కాకుంటే వారి నుండి సంబంధిత పత్రాలు తీసుకుని జనవరి 5వ తేదీన ప్రచురించనున్న చివరి జాబితాలో వారిని పొందుపరచగలమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ రజనీకాంత్‌రెడ్డి, డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ వీరభద్రప్ప, ఎంపిడిఓ కార్యాలయ ఏఓ విజయ్‌శేఖర్, వైసిపి, కాంగ్రెస్, టిడిపి, బిజెపి పార్టీల నుండి ప్రసాద్, దేవిశెట్టి ప్రకాష్, భూపాల్‌చౌదరి, నాగరాజుగౌడ్, సిపిఐ నుండి సుదర్శన్, సిపిఎం నుండి లక్ష్మణ్, జనసేన నుండి తాహెర్‌వలి, టిఆర్ఎస్ పార్టీ నుండి ఫయాజ్ భాష తదితరులు పాల్గొన్నారు.

# వారబందీ పథకముతో.. నీటిని విడుదల



**నంద్యాల, అక్టోబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి :** కెసి అయకట్టు నీటిని వార బందీ పథకము విడుదల అవుతున్న నీటి మరొక రోజు పొడిగించాలని ఎం ఎల్ఎ గంగుల బ్రిజేంద్రనాదరెడ్డి కలెక్టరు మనజీర జిలానీసామూన్‌ను కోరారు. శుక్రవారము మండల కేంద్రమైన దొర్నిపాడులో జగనన్నకు చెబుదాం-స్పందన ప్రత్యేక కార్యక్రమానికి కలెక్టరు నిర్వహించారు. ఈ కార్యక్రమము ముగిసిన పిదప కలెక్టరుఎంఎల్ఎతో కలిసి దొర్నిపాడు వద్ద ఉన్న లాక్ ను సందర్శించారు. ఈ సందర్భముగా కెసికి వార పథకము ద్వారా నీటి వారబందీ పథకముతో నీటిని విడుదల చేస్తున్నారు. అయితే అ నీటితో ఇక్కడి రైతులకు సరిపోక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇందుకే మరొక రోజు పొడిగించాలని కలెక్టరు ఎంఎల్ఎ కోరారు. దీనికి స్పందించిన కలెక్టరు పరిశీలిస్తామని చెప్పారు.

# శ్రీ దస్తగిరిస్వామిని దర్శించుకున్న ఎంఎల్ఏ



**వగరూరు (మంత్రాలయం), అక్టోబర్ 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వగరూరు గ్రామంలో వెలసిన శ్రీ దస్తగిరిస్వామి దర్గాను ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. గ్రామంలోని ప్రజలు, భక్తులు చేసుకుంటున్న శ్రీ దస్తగిరిస్వామి ఉరుసు సందర్భంగా ఎంఎల్ఏ దర్గాను ప్రత్యేకంగా దర్శించుకొని ప్రత్యేక ఫతేహాలు నిర్వహించారు. దస్తగిరిస్వామికి మొకు ్కలు తీర్చుకున్నారు. గ్రామాన్ని అన్ని రకాలుగా పాడిపంటలతో, ఆయురా రాగ్యాలతో కాపాడాలని స్వామివారిని ఎంఎల్ఏ వేడుకున్నారు. అంతకుముందు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎంఎల్ఏకు బాణ సంచా కాల్చుతూ ఘనంగా స్వాగతం పలికారు. వీరి వెంట వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి, ఇంఛార్జ్ విశ్వనాద రెడ్డి, సర్పంచ్ లింగారెడ్డి, వీరారెడ్డి, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు, కోలే మాభాష తదితరులు ఉన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు విజయవంతం



**జూపాడుబంగ్లా, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలంలోని తూడిచెర్ల సచివాలయ పరిధిలో శుక్రవారం సర్పంచ్ బాలమద్దిలేటి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష వైద్యశిబిరాన్ని మండల ఉపాధ్యక్షులు క ృష్ణారెడ్డిలు, వైకాపా జిల్లా జాయింట్ సెక్రటరీ తిరుమలేశ్వరరెడ్డిలు, సొసైటీచైర్మెన్ వైవి రమణ, జెసిఎ కన్వీనర్ నాగార్జునరెడ్డిలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన ్న సురక్ష పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలిని విజ్ఞప్తి చేశారు. సురక్ష పథకం ద్వారా పేద ప్రజలందరికి ఆరోగ్య భరోసా దక్కుతుందన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య అవసరాలు గర్తించడం, అవసరమైన వారికి గ్రామాల్లోనే క్యాంపులు నిర్వహించి వైద్యం అందించడం, పెద్ద ఆస్పత్రులకు సిఫారసు చేయడం లక్ష్యంగా జగనన్న ఆరోగ్యసురక్ష పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ నూర్జహాన్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నిర్వహించిన వైద్యశిబిరాలకు మంచి స్పందన లభించిందాన్నరు. ఈ శిబిరాల్లో 7122 మందికికి వైద్య పరీక్షలు నిర్వహించగా వివిధ వ్యాదులతో బాధపడుతున్న 95 మందిని మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి రెఫర్ చేశారన్నారు. అనంతరం శిబిరాలు విజయవంతమైందుకు కృషి చేసిన వైద్యులను సన్మానిచారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, ఎంపిపి సువర్ణమ్మ, ఎంఈఓ శ్రీనివాసులు, ఎంపిడిఓ నూర్జహాన్, డిప్యూటీ తహశీల్దార్ నాగన్న, ఈఓపిఆర్‌డి చక్రవర్తి, వైద్యాధికారులు గంగాధర్, తిరుపతి, శారద, అప్తామాలజిస్టు వర్ధన, ఎంహెచ్ఈఓ గుట్టలయ్య, పిహెచ్ఎన్ భ్రమరాంబ, హెల్త్ సూపర్‌వైజర్ జయకుమారి, ఫార్మసిట్ పార్వతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పావని, ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓటర్ల జాబితా

**- జిల్లా కలెక్టర్ డా.సృజన**



**కర్నూలు, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** పారదర్శకంగా ఓటర్ల జాబితాను తయారు చేయుటకు తగిన చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు కర్నూలు జిల్లా ముసాయిదా ఓటర్ల జాబితాపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ డా జి.సృజన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2024 లో భాగంగా ఈరోజు కర్నూలు జిల్లా యొక్క ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరిగిందన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో ఏవైనా అబ్జెక్షన్స్ మరియు క్లెయిమ్స్ ఉంటే నిర్దేశిత గడువులోపు మా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. హౌస్ టు హౌస్ సర్వే విషయంలోనైనా, జంక్ క్యారెక్టర్స్ విషయంలోనైనా, పదిమంది ఓటర్లు ఒకే ఇంట్లో ఉండడమైన, 100 సంవత్సరాల వయసు పైబడిన వారు ఉన్న, మృతి చెందిన వారి ఓట్లు మొదలగు విషయాలపై ప్రత్యేక దృష్టి సారించి పారదర్శకంగా ఓటర్ల జాబితాను తయారు చేయుటకు తగిన చర్యలు తీసుకున్నామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముసాయిదా ఓటర్ల జాబితా లిస్ట్ ఇవ్వడం జరుగుతుందని సంబంధిత లిస్ట్ ను క్షుణ్ణంగా పరిశీలించి అందులో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే 27-10-2023 నుండి 09-12-2023 వరకు అభ్యంతరాలను మరియు మార్పుల చేర్పుల కోసం సంబంధిత ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లకు అర్జీలు ఇవ్వొచ్చని సంబంధిత అర్జీ కాపీ నా దృష్టికి కూడా తీసుకొని రావాలన్నారు. వీలైనన్ని అబ్జెక్షన్స్ మరియు క్లైమ్స్ ఇచ్చినట్లయితే 09-12-2023 నుండి 26-12-2023 వరకు ఈఆర్ఓ, ఎఈఆర్ఓలు ఎంక్వయిరీ చేసి వీలైనంత త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారని తదనంతరం జనవరి 5వ తేదీ 2024 నాటికి ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి, వైఎస్సార్సీపీ స్టేట్ లీగల్ సెక్రెటరీ, టిడిపి స్టేట్ సెక్రెటరీ, భారతీయ జనతా పార్టీ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కోటేశ్వరుడు, సిపిఐ (ఎం) రాజశేఖర్, బహుజన సమాజ్ పార్టీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మద్దురమ్మ విగ్రహ ప్రతిష్ఠ



**చాగలమర్రి, అక్టోబర్27, ప్రభాతవార్త:** మండలంలోని మద్దురు గ్రామంలో వెలసిన మద్దురమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠ కార యక్రమాన్ని గ్రామస్థులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థుల పిలుపు మేరకు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పాల్గొని మద్దురమ్మను తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే బీజేపీ ఇన్‌చార్జ్ భూమా కిషోర్‌రెడ్డి కూడా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు కైప వెంకటసుబ్బయ్య శర్మ, పుల్లయ్య స్వామి, రామతేజ స్వామి, శ్రీనివాసుల స్వామి, మురళీస్వాములు వేదమం త్రోచ్చరణలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆయన మద్దురమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి ధాన్యదివాసనంతరం మహాోస్నపనం ఆవహిత హోమాలు, యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, పూర్ణహుతి, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గజ్జెల రాఘవే ంద్రారెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు కుమార్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్య క్షులు దస్తగిరి, నాయకులు గణేష్‌రెడ్డి, బొల్లవరం శ్రీనివాసరెడ్డి, మహబూబ్ షరీఫ్, జమాల్, వెంకట్రామిరెడ్డి, సుగుణఖర్ శెట్టి, రమణయ్య,

# పూలచాదర్ సమర్పించి ఫాతేహాలు సమర్పించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, అక్టోబర్27, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని సయ్యద్‌షా అహమ్మద్ బాద్‌షా ఖాద్రీ సాహెబ్ దర్గా నందు 33వ గంధం మహోత్సవం, హజరత్ దస్తగిరి స్వామి వారి గంధం, గ్యార్మీ సందర్భంగా శుక్రవారం బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరై పూలచాదర్ సమర్పించి ఫాతేహాలు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని శాలువకప్పి పూలమాలలతో పీఠాధిపతి సయ్యద్‌షా హుస్సేన్ బాషాఖాద్రీ సత్కరించారు. ముస్లిం మైనార్టీ నాయకుడు అత్తార్ జాహీద్ హుస్సేన్, కరీముల్లా, చాంద్‌బాషా, లియాఖత్, పెద్దఎత్తున ముస్లింలు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతును ఆదుకుంటాం (వార్త ప్రభావం)



**పెద్దకడబూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలో నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతును ఆదుకుంటామని ఏఓ వరప్రసాద్ తెలిపారు. గురువారం ప్రభాతవార్తలో ప్రచురితమైన నకిలీ విత్తనాలతో నట్టేట మునిగిన రైతు అనే కథనానికి స్పందించి మండల ఏఓ శుక్రవారం క్షేత్రస్థాయిలో పంటను పరిశీలించి పంట నష్టపోవడానికి గల కారణాలను బాధిత రైతు బుడ్డాకృష్ణను అడిగి తెలుసుకున్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన వివరాలు, దిగుబడి, పెట్టుబడి తదితర వాటికి చెందిన లిఖిత పూర్వకంగా వినతిపత్రం ఇవ్వాలని రైతును కోరారు. జిల్లా అధికారులకు నివేదిక పంపి నష్టపోయిన రైతును ఆదుకుంటామని ఏ రైతుకూడా తొందరపడి మార్కెట్‌లో విత్తనాలు కొనుగోలు చేయవద్దని, నకిలీ విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# ఆర్డీఓ బదిలీ రద్దు....

**- తిరిగి రాష్ట్రంలో 24 మంది యధాస్థానాలకు**

**- రాజకీయ ప్రాబల్యమే కారణమా?**

**నంద్యాల విద్య, అక్టోబరు 27, ప్రభాతవార్త:** చివరి బంతిలో కూర్చోన్నా వండించేవాడు మనవాడైతే పంచబక్షపరమన్నాలకు లోటు లేదన్న సామెత ప్రకారం ఈసంఘటన చోటుచేసుకుంది. వివరాల మేరకు గత నాలుగు రోజుల క్రితం ఆర్డీఓ స్థాయి అధికారులను 25 మందిని బదిలీ చేశారు. అయితే శుక్రవారం వివిధ రాజకీయ కారణాలతో తిరిగి 24 మంది ఉత్తర్వులను రద్దుచేస్తు ప్రభుత్వం జిఓనం.2595 మేరకు తిరిగి యధాస్థానంలో ఉంచుతూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇందులో నంద్యాల ఆర్డీఓ శ్రీనివాసులును నంద్యాల నుండి చిత్తూరు ఆర్డీఓగా బదిలీచేశారు. అయితే శుక్రవారం వచ్చిన ఉత్తర్వుల మేరకు తిరిగి నంద్యాల ఆర్డీఓగా శ్రీనివాసులను యధాస్థానంలో ఉంచారు. ఎన్నికల కాలం సమీపించడంతో తమకు నచ్చిన అధికారులను రాజకీయ నాయకులు సిఫారసుతో బదిలీ చేయించుకోవడం ఈరోజుల్లో సర్వసాధారణమే. ఈబదిలీలు రాజకీయ బదిలీలా లేకా అధికారుల అనుమతితో పొందిన బదిలీలా అన్న విషయం స్పష్టంగాల లేకపోవడం విశేషం. రాష్ట్రంలో 85 మంది అధికారులు బదిలీ అయిన నాలుగు రోజుల్లో తిరిగి ఆ ఉత్తర్వులు రద్దు అయ్యాయంటే రాజకీయ నాయకుల ప్రమేయంతోనే బదిలీ ఉత్తర్వులు రద్దు అయినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్నికలు ఇంకా అరు నెలలు సమయం ఉండగానే ఈబదిలీలకు అత్యంత ప్రాధాన్యత చోటుచేసుకోవడం విశేషం. భవిష్యత్తులో మరిన్ని రాజకీయ బదిలీలు జరుగుతాయో వేచిచూడాల్సిందే.

# కరువు నుండి ప్రజలను కాపాడు తల్లి

**- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ**



**చాగలమర్రి, అక్టోబర్27, ప్రభాతవార్త:** కరువుతో విలవిలాడిపో తున్న రైతులను కాపాడాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ గ్రామ దేవత అయిన మద్దురమ్మను కోరుకున్నారు. శుక్రవారం మండలంలోని మద్దురు గ్రామంలో వెలసిన గ్రామ దేవత అయిన మద్దురమ్మ నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వేదపండితులు మంగళవాయి ద్యాలతో ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అలాగే ఆమె మద్దురమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేదపండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాలులేక రైతులు పంటలు ఎండిపోతున్నా ఏమిచేయలేని దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారన్నారు. మద్దురమ్మ తల్లి దయతలచి వర్షాలు కురిపించి రైతులను ఆదుకోవాని కోరుకున్నమన్నారు. కేసీ కెనాల్, తెలుగుగంగ కాలువకు ప్రభుత్వం వెంటనే నీటిని విడిచి ఎండిపోతున్న పంటలను కాపాడాలన్నారు. రైతుల పరిస్థితి దీనస్థితిలో ఉందని అలాంటి రైతులను కాపాడ లేకపోతే రైతురాజ్యమే కూలిపోతుందని ఆమె తెలిపారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవా లన్నారు. ఆమె మద్దురు మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మి, సుబ్రహ్మణ్యం, శ్రీకాంత్‌రెడ్డి, జాఫర్‌రెడ్డి, టీడీపీ నాయకులు ఉన్నారు.

## స్పందన విజ్ఞప్తులకు స్వత్వరమే
# పరిస్కారము చూపాలి



**నంద్యాలఅక్టోబరు 27, ప్రభాతవార్తప్రతినిధి :** జగనన్నకు చెబుదాము స్పందన కార్యక్రమము ద్వారా స్వీకరించిన విజ్ఞప్తులపై తక్షణమే స్పందించి నిర్ణీత కాలపరిమితిలోగా పరిస్కార మార్గాలు చూపాలని జిల్లాకలెక్టరు మనజీరజిలానీసామూన్ అదికారుఏలకు సూచించారు. శుక్రవారము దొర్నిపాడు మండలంలోని సిచివాలయంలో జగనన్నకు చెబుదాం-స్పందన ప్రత్యేక కార్యక్రమ్మఉ కలెక్టరు మనజీరజిలానీ సామూన్ నేతృత్వంలో ఉదయం 10గంటలకు నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు విశేష స్పందన లబించింది. కలెక్టరు తమ సమస్యలను చెప్పునకోవడానికి జనము ఎగబ్రాకారు. అందరి వినతునలు కలెక్టరు ఎంతో ఓపికతో అన్నింటిని స్వీకరించడము జరిగింది. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ స్పందన విజ్ఞప్తులపై ప్రతి అదికారి ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ఏ ఒక్క దరఖాస్తు బియాండ్‌ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండా క్షేత్రస్థాయిలో క్షుణంగా పరిశీలించి పరిస్కారించేందుకు చర్యలుయ తీసుకోవాలన్నారు. స్పందనలుసూచించిన మూడు రిజిస్టర్లను తప్పక నిర్వహించాలని కలెక్టరు సిచివాలయ సిబ్బందిని అదేశించారు. మండల స్థాయిలో వచ్చిన ప్రజా పిరా ్యదులపై సంబందిత అదికారులు పూర్తి స్థాయిగా దృష్టి సారించి నిర్ణిత కాల వ్యవదిలోగా సమస్యలను పరిస్కరించాలని చెప్పారు. మండల స్థాయి స్పందనలో వచ్చిన అర్జిలు దొర్నిపాడు మండల స్థాయిలో చాకరాజువేముల గ్రామ నివాసితురాలు లక్ష్మిదేవి తాను నిర్మించుకున్న ఇంటికి హౌసింగ్ బిల్లు పడడటము లేదని నంద్యాల హౌసింగ్ అదికారిని కలిస్తే బిల్లుల మంజూరుకు సిఫార్సు చేశారు కాని ఇంత వరకు బిల్డింగ్ డబ్బులు అకౌంట్‌లో జమకాలేదని కోరారు. ఈ కార్యక్రమంలోఎ జేసి రాహుల్‌కుమారరెడ్డి డిఅర్ఓ పుల్లయ్య, ఎంఎల్ఎ గుంగుల బ్రిజేంద్రనాదరెడ్డి ఇతర శాఖ అదికారులు పాల్గొన్నారు.

# 45 రోజులు కష్టబడుదాం మనదే విజయం- మాండ్ర



**నందికొట్కూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** 45రోజులు అందరం కష్టబడుదాం మనదే విజయం అని నంద్యాల పార్లమెంట్ టిడిపి నాయకులు మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు నియయోజకవర్గం ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం అల్లూరు గ్రామంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మిని మ్యానిఫెస్టోను ప్రతి కుటుంబానికి వివరిస్తూ ఓటర్ వెరిఫికేషన్, భవిషత్తుకు గ్యారెంటీ, కుటుంబ సాధికార సారధులు కార్యక్రమాలను త్వరిత గతిన పూర్తి చేసి పార్టీ అభివద్దికి ప్రతి ఒక్కరు కషి చేయాలని వారు తెలిపారు. నియోజకవర్గ బూత్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు ప్రతి ఇంటికి వెళ్ళి జగన్ చేపట్టిన అధికారం పూర్తి కావస్తున్న ఆయన ప్రజలకు చేసింది ఏమిలేదని, గతంలో చంద్రబాబునాయుడు చేసిన అభివద్దే తప్ప వైకాపా ఏమి చేయలేదని, అలాగే సంక్షేమ పతాకాలతో పాటు అభివృద్ది చేసిన ఘనత టిడిపి దేనని దీనిని ప్రజలలోకి తీసుకెళ్ళాలని వారు సూచించారు. జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, టిడిపిలోకి వలసలు ప్రారంభమయ్యాయని, అందరిని ఆహ్వానిస్తామని వారు తెలిపారు. పార్టీ ఇచ్చిన ఆదేశాలను ప్రతి ఒక్కరు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు దేవళ్ళమురళీ, టిడిపి నాయకులు ఓబుల్‌రెడ్డి, కాతా రమేష్‌రెడ్డి, బాస్కర్‌రెడ్డి, కడియం వేంకటేశ్వర్లు, జలకనూరు రమణారెడ్డి, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, జయసూర్య, వివిధ మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

**-5 కెఎం పరుగుపందెం -జిల్లా అడిషనల్ ఎస్పీ**



**నంద్యాల క్రైం, అక్టోబరు 27, ప్రభాతవార్త:** పరుగుపందేంలో పాల్గొన్న వారందరు 5 కెఎం చివరి వరకు పరుగును ముగించడం చాల సంతోషించాల్సిన విషయమని ఫిజికల్ ఫిట్‌నెస్ అనేది ప్రతిఒక్కరు కలిగి ఆరోగ్యంగా ఉండాలని ఎంత సంపద ఉన్నా ఆరోగ్యమే మహాభాగ్యమని జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి వెంకటరాముడు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబులు పేర్కొన్నారు. శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ 75వ వార్షికోత ్సవం సందర్భంగా 5 కెఎం పరుగును పోలీసులకు, అధికారులకు నిర్వహించారు. ఈసందర్భంగా ఏఎస్పీలు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలిని స్వీకరించడంలో మాతో చేరాలని, శారీరక ధృడత్వం అప్రమత్తమైన మనస్సుకు మూలస్థంబాలు, దేశావ్యాప్తంగా ఉన్నా గౌరవ పోలీస్ సిబ్బందికి వారి కుటుంబాల కోసం ప్రత్యేకంగా సియా వేగ కార్యక్రమాన్ని రూపొందించిందని తెలిపారు. పరుగుపందెం కార్యక్రమం నంద్యాల ప్రభుత్వ కళాశాల నుండి ప్రారంభమయి పోగా ఎల్‌కెఆర్ ఫంక్షన్ వరకు అక్కడి నుండి ప్రభుత్వ కళాశాల మైదానం వద్దకు చేరుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. మనకు ఎన్నో ఉద్యోగాలు, ఎన్నో పనులు ఉన్నా ప్రతిరోజు శారీరక వ్యాయాయం చేయాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటామన్నారు. క్రమం తప్పకుండా ఆహారం తీసుకోవాలని అప్పుడు మీరు ఆరోగ్యంగా ఉంటూ ఆరోగ్యమైన జీవితం కొనసాగిస్తారని తెలిపారు. అనంతరం పరుగుపందెంలో మొదటి స్థానానికి రూ.1500లు, రెండవస్థానానికి రూ.1000లు, మూడవ స్థానానికి రూ.500లు మొదటిస్థానం వేణుగోపాల్, రెండవస్థానం జె సుధాకర్, మూడవ స్థానం బి సుదర్శన్‌లకు దక్కింది, పోలీస్ మహిళా ఉమెన్ మొదట, రెండవ, మూడవ స్థానం ఖాజాబి, సబినా, పద్మావతిలకు దక్కింది. వీరికి క్యాష్ బహుమతులు అడిషనల్ ఎస్పీ అందించారు. ఈకార్యక్రమంలో టౌన్ సిఐలు ప్రభాకర్‌రెడ్డి, నరసింహులు, రవీంద్ర, దస్తగిరిబాబు, రామకృష్ణ, పాణ్యం సిఐ వెంకటేశ్వర్‌రావు, ఆర్ఐ సుధాకర్, మంజునాథ్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.